### యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

### దక్షిణ ఆసియా-పసిఫిక్ డివిజను



**నాల్గవ త్రిమాసము**

**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**





# జీవితాన్ని మార్చిన ప్రయాణం

**వరిన్నియా–చిలీ**

ఉబెల్ కారు ప్రయాణము అనేకమంది జీవితాలను మార్చిన కథ ఇది. 19 సంవత్సరాల వరిన్నియా, తాను చదువుచున్న చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీకి వెళ్ళాడానికి 'ఉబెర్ కారు బుక్ చేసుకొనెను. ఆమెతో పాటు కొన్ని పొడవైన లోహపు స్తంభాలు తీసుకువెళ్ళుచున్నది. పాత్ ఫైండర్ జెండాలు కట్టడానికి ఆమె వాటిని తీసుకువెళు ృచున్నది. వాటిని కారులో పెట్టమని ఆమె డ్రైవర్‌ను కోరెను.

ఆ పొడవైన లోహపు స్తంభాలను చూచి "మీరు ఆ స్తంభాలతో ఏమి చేస్తారు?" అని 50 సంవత్సరాల వయస్సు ఉన్న డ్రైవర్ ఆసక్తిగా వరిన్నియాను అడిగాడు.

"పాత్ ఫైండర్లు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా వారానికి నేను సహాయం చేయుట కొరకు వీటిని తీసుకువెళ్ళుచున్నాను" అని వరిన్నియా సమాధానం చెప్పింది. అందుకు డ్రైవర్ అయోమయంగా ఆమెవైపు చూచి, పాత్‌ఫైండర్లు అంటే ఏమిటి? అని అడిగాడు.

"పాత్ ఫైండర్లు అంటే, స్వచ్ఛందంగా సమాజ సేవ చేయు స్కౌట్స్ మరియు గైడ్స్ క్లబ్‌ల వలె బహిరంగ కార్యకలాపాలు నిర్వహిస్తారు. కానీ వారి కార్యక్రమములు బైబిలుపై పూర్తిగా ఆధారపడి ఉంటాయి" అని వరిన్నియా అతనికి వివరించింది.

దీనిని గూర్చి మరి ఎక్కువగా తెలుసుకొనగోరిన డ్రైవర్, "మీరు ఏ చర్చికి చెందినవారు?" అని అడిగాడు.

"మేము సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ చర్చికి" అని వరిన్నియా చెప్పింది.

"మీరు చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో నివసిస్తున్నారా?" అని డ్రైవర్ అడిగాడు. "అవును. నేను యూనివర్సిటీ హాస్టల్‌లో ఉంటున్నాను" అని ఆమె చెప్పింది.

అప్పుడతడు "ఓ, అయితే మీరు మిషనరీగా ఉన్నారు" అన్నాడు. "లేదు, లేదు నేను కేవలం ఒక విద్యార్థిని" అని ఆమె చెప్పింది. ఇలా వారి సంభాషణ దేవుని వైపు, తరువాత బైబిలు వైపు మరలింది.

"మీ ఇంట్లో బైబిలు ఉన్నదా?" అని వరిన్నియా డ్రైవర్‌ను అడిగింది. అందుకతడు

“నాకు బైబిలు ఉన్నది. నేను తరచుగా చదువుతాను.

బైబిలు అంటే నాకు ఇష్టం” అని చెప్పాడు.

“మీరు నాతో బైబిలును అధ్యయనం చేస్తారా? అని వరిన్నియా అతనిని అడిగింది. కొంచెంసేపటిలోనే వారు ప్రయాణిస్తున్న కారు యూనివర్సిటీని చేరుకున్నది. వరిన్నియాను, ఆమె జెండా స్తంభాలను చిలీ ఎడ్వెంటిస్‌ఎట యూనివర్సిటీ క్యాంపస్‌లో దించి ఉబెర్ డ్రైవర్ వెళ్ళిపోయాడు. ఎంతో కాలం గడవకుండానే వరిన్నియా ఉబెర్ డ్రైవర్ ఇంటికి వెళ్ళి, అతనితో , అతని భార్య మరియు వారి కుమార్తెతో కలిసి బైబిలు అధ్యయనాలు ప్రారంభించెను.

బైబిలు అధ్యయనములవలన ‘ఉబెర్ కారు డ్రైవర్ మరియు అతని కుటుంబ సభ్యుల జీవితాలు మాత్రమే మార్పు చెంది ఉంటాయని మనం అనుకోవచ్చు. కానీ, బైబిలు అధ్యయనాలు ఉబెర్ కారులో ప్రయాణించిన ఒక ప్రయాణికుడి మరియు వరిన్నియా తల్లిదండ్రుల జీవితాలను కూడా మార్చివేయగలిగినవి.

వరిన్నియా తల్లిదండ్రులు ఆమెకు చాలా రక్షణగా ఉండేవారు. ఆమె పాత్‌ఫైండర్స్‌లో చేరాలని లేదా చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో చదువుకోవాలని వారు కోరుకోలేదు. పాత్‌ఫైండర్స్ కార్యక్రమాలు తమ కుమార్తె దృష్టిని చదువునుండి మర్చల్చుతాయని వారు భావించారు. అంతేగాక, చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీ, వారు నివసిస్తున్న చిలీ రాజధాని శాంటియాగోకు దాదాపు 650 మైళ్ళు (1,040 కిలో మీటర్లు) దూరంలో ఉన్నది.

అయిననూ, వరిన్నియా తల్లిదండ్రుల మద్దతు లేకుండానే చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో చేరింది. ఆమె స్కాలర్‌షిప్ ద్వారా మాత్రమే తన ట్యూషన్ ఫీజు చెల్లించగలిగింది. ఆమె యూనివర్సిటీలో పాత్‌ఫైండర్ కార్యక్రమాలలో పాల్గొనడం ప్రారంభించినది.

చాలా సంవత్సరాలుగా వరిన్నియా తన తల్లిదండ్రులతో మెరుగైన కుటుంబ సంబంధము కలిగి ఉండాలని ప్రార్థించుచున్నది. ఆమె ఉబెర్ కారు డ్రైవర్‌తో ప్రయాణపు అనుభవమును తన తల్లిదండ్రులకు చెప్పినప్పుడు వారు ఎంతో ఆశ్చర్యపడ్డారు. “నువ్వు అట్లా ఎలా చేయగలిగావు?” అని తల్లి అడిగింది. “అది అంతయు దేవుడు మరియు పరిశుద్ధాత్మ సహాయం వలన జరిగింది” అని వరిన్నియా తల్లితో చెప్పింది.

ఆమె తల్లిదండ్రులు ఇంకేమి మాట్లాడలేదు కానీ, ఆ రోజు నుండి వారి కుమార్తెతో వారికున్న సంబంధంలో మంచి మార్పు కలిగింది.

ఉబెర్ డ్రైవర్‌ను బైబిలు అధ్యయనం చేయుమని ఒప్పించడానికి దేవుడు తమ కుమార్తెను ఉపయోగించిన విధము చూచినప్పుడు, తల్లిదండ్రులు వరిన్నియాకు మరింత స్వేచ్ఛనివ్వడం ప్రారంభించారు. వరిన్నియాకు అంతకంటే ఎక్కువ ఆనందం కలిగింది. అది చాలామంది జీవితాలను మార్చిన ఉబెర్ ప్రయాణం.

"నా తల్లిదండ్రులలో మార్పును నేను చూచినప్పుడు, ఇదంతయు దేవుడు మరియు పరిశుద్ధాత్మ వలన మాత్రమే జరిగినదని నేను చెప్పగలను" అని వరిన్నియా అంటున్నారు.

ఈ త్రిమాసం యొక్క 13వ సబ్బాతు కానుకలను "కార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్" అని కూడా పిలుస్తారు. ఈ కానుకలలో కొంత భాగం చిలీలోని చిల్లాన్ నందలి చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీకి అందించబడుతుంది. ఈ కానుకల ద్వారా యూనివర్సిటీ క్యాంపస్‌లోని హాస్టల్‌లో మరొక 50 మంది నివసించడానికి వీలు కలుగుతుంది. ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో దాదాపు 3,000 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది ఎడ్వెంటిస్ట్‌లు కాదు. వారు క్యాంపస్ వెలుపల నివసిస్తున్నారు. హాస్టల్‌లో ఉండే అవకాశం అందరికీ ఉంటుంది. కానీ, ముఖ్యంగా దూర ప్రాంతాలనుండి యూనివర్సిటీకి వచ్చి, ఎడ్వెంటిస్ట్ చర్చీలు మరియు పాఠశాలల్లో పనిచేయుట కొరకు చదువుచున్న ఎడ్వెంటిస్ట్ థియాలజీ మరియు ఎడ్యుకేషన్ అభ్యసించు విద్యార్థులకు హాస్టల్ అవసరం.

ఈ త్రిమాసము యొక్క కానుకలచే విస్తరించబడే హాస్టల్‌లలో ఒకదానిలో వరిన్నియా నివసిస్తుంది. ధారాళముగా కానుకలు సమర్పించుటకు మీరు ప్రణాళిక కలిగి ఉన్నందులకై మీకు మా కృతజ్ఞతలు.

–ఆండ్రూ మెక్ ఛెస్‌నీ